# అమెరికన్ గాయని మరియు గ్రామీ అవార్డు విజేత శ్రీమతి ఫల్గుణి షాతో ప్రధాన మంత్రి సమావేశం

జూన్ 21, 2023

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు, అమెరికాలోని న్యూయార్క్‌లో భారతీయ అమెరికన్ గాయని, కంపోజర్ మరియు గ్రామీ అవార్డు విజేత శ్రీమతి ఫల్గుణి షాను కలిశారు.

2. ఆరోగ్యకరమైన మరియు పర్యావరణ అనుకూలమైన మిల్లెట్‌లకు సంబంధించి అవగాహన పెంచే 'అబండెన్స్ ఇన్ మిల్లెట్స్' పాట కోసం శ్రీమతి షాను ప్రధాని ప్రశంసించారు. ఆమె సంగీతం ద్వారా భారతదేశం మరియు USA ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చినందుకు కూడా ప్రధాన మంత్రి ఆమెను అభినందించారు.

**న్యూయార్క్**
**జూన్ 20, 2023**